
www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
బుధవారం 22.01.2025

WANTED విలేకరులు కావలెను




'కలంజ్యోతి' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

# ఎన్‌కౌంటర్

## 20 మంది మావోయిస్టులు మృతి

- మృతుల్లో ఒక మహిళా మావోయిస్టు
- ఛత్తీస్ గఢ్ – ఒడిశా సరిహద్దుల్లో కొనసాగుతున్న కూంబింగ్
- కోటి రివార్డు ఉన్న సీసీఎం సభ్యుడు చలపతి మృతి
- వెయ్యి మందితో 10 బృందాల ప్రత్యేక ఆపరేషన్
- నక్సల్ రహిత భారత్ లక్ష్యం : కేంద్ర హోం మంత్రి షా

2లో










రాయ్ పూర్ : దండకారణ్యంలో కాల్పుల మోత మారుమోగింది. ఛత్తీస్ గఢ్–ఒడిశా సరిహద్దు గరియాబంద్, భాలు డిగ్గీ అటవీ ప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. సోమవారం రాత్రి నుంచి జరుగుతున్న ఎన్ కౌంటర్ మంగళవారం కూడా కొనసాగుతున్నది. ఈ ఎన్ కౌంటర్ లో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. కోటి రూపాయల రివార్డు ఉన్న జైరామ్ (చలపతి) కూడా మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు. ఈ ఆపరేషన్ లో వెయ్యి మందికి పైగా భద్రతా దళాలు పాల్గొన్నాయి. ఈ ఎన్ కౌంటర్ లో మావోయిస్టు పెద్ద నాయకులతోపాటు ఓ మహిళా మావోయిస్టు కూడా ఉన్నట్లు గుర్తించారు. ఈ ఎన్ కౌంటర్ గరియాబంద్ ఎస్పీ నిఖిల్, ఒడిశా నువాపాడ ఎస్పీ రాఘవేంద్ర, ఒడిశా డీఐజీ అఖిలేశ్వర్ సింగ్, కోబ్రా కమాండెంట్ డీఎస్ కథైట్ పర్యవేక్షణలో జరిగాయి.

## దావోస్‌లో తెలంగాణ రైజింగ్ టీం

- ప్రముఖ కంపెనీలతో కీలక చర్చలు
- అక్కడి కేంద్ర, ఇతర రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశం
- ఐటీ, డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులపై చర్చలు

4లో



## కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పిన వాళ్లకే ప్రభుత్వ పథకాలు

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి

4లో



# ఎన్‌కౌంటర్

**నువాపాడ, గరియాబంద్ సరిహద్దుల్లో**



ఒడిశా, ఛత్తీస్ గఢ్ సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు భారీ ఎత్తున షెల్టర్ తీసుకుని ఉన్నారన్న సమాచారం అందుకున్న రెండు రాష్ట్రాల బలగాలు అప్రమత్తం అయ్యాయి. జనవరి 19న ఛత్తీస్ గఢ్ , ఒడిశా రాష్ట్రాలకు చెందిన బలగాలు జాయింట్ ఆపరేషన్ కు శ్రీకారం చుట్టాయి. ఒడిశాలోని నువాపాడ జిల్లా సమీపంలోని 5 కిలో మీటర్ల దూరంలో కీకారణ్యాలు విస్తరించి ఉన్నాయి. ఛత్తీస్ గఢ్ లోని గరియాబంద్ జిల్లా కులారిఘాట్ రిజర్వ్ ఫారెస్ట్ ఉంటుంది. రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలు కావడంతో పాటు దట్టమైన అడవులు విస్తరించి ఉండడంతో మావోయిస్టు పార్టీ ముఖ్య నాయకత్వం ఇక్కడ స్థావరం ఏర్పాటు చేసుకుని ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే ఈ సమాచారం అందుకున్న రెండు రాష్ట్రాల బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఎదురు కాల్పులు జరగగా ఇద్దరు మహిళ నక్సల్స్ చనిపోయారు. ఒక ఎస్ఎల్ఆర్ ఆయుధంతో పాటు మందుగుండు సామగ్రి, బ్లాస్టింగ్ మెటిరియల్ ను స్వాధీనం చేసుకున్నారు. కూంబింగ్ పార్టీలు అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు ముమ్మరం చేయడంతో మంగళవారం తెల్లవారు జామున మరోసారి ఎదురు కాల్పులు ప్రారంభం అయ్యాయి. ఈ ఘటనలో 20మంది మావోయిస్టులు మరణించినట్టుగా ఒడిశా పోలీసు అధికారులు ప్రకటించారు. ఘటనా స్థలం నుంచి ఒక ఏకే 47, ఎస్ఎల్ఆర్, ఇన్ సాన్ తో పాటు మరిన్ని ఆధునిక ఆయుధాలు లభ్యం అయినట్టు పోలీసు అధికారులు ప్రకటించారు.

**ఎన్ కౌంటర్ లో 10 బృందాలు..**

భద్రతా దళాలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ 10 టీమ్ లుగా ఒడిశా నుంచి 3 బృందాలు, ఛత్తీస్ గఢ్ నుంచి రెండు, మరికొన్ని మార్గాల ద్వారా ఐదు సీఆర్పీఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. ఎన్ కౌంటర్ సమాచారం తెలిసిన వెంటనే ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో మూడు ఐఈడీలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. సైనికులు భారీ డ్రోన్ల ద్వారా ముందుకు సాగుతూ ఆపరేషన్ ను విజయవంతం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఎన్ కౌంటర్ లో ఒక సైనికుడు గాయపడగా అన్ని ఎయిర్ లిఫ్ట్ చేసి చికిత్స అందింపజేస్తున్నారు.

**కోటి రివార్డు ఉన్న మావోయిస్టు**

జయరాంరెడ్డి (60) (రామచంద్రారెడ్డి, అప్పారావు, రాము, చలపతి)పై కోటి రూపాయల రివార్డును ప్రభుత్వం ప్రకటించింది. ఇతను ఆంధ్రప్రదేశ్ చిత్తూరులోని మాటెంపల్లిలో నివాసం. పదో తరగతి వరకు చదివిన చలపతి సెంట్రల్ కమిటీ క్యాడర్‌కు చెందినవాడు. బస్తర్ అబూజ్ మడ్ ప్రాంతంలో ఇతను కీలకంగా వ్యవహరించేవాడు. ఇతడి వద్ద ఏకే-47, ఎల్ఎల్ఆర్ రైఫిల్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## నక్సల్ రహిత భారత్ లక్ష్యం : షా



ఈ ఎన్ కౌంటర్ పై కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. దేశంలో మావోయిస్టు ఉనికిని పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. తాజా ఎన్ కౌంటర్ తో మావోయిస్టుల వెన్నువిరిచామన్నారు. నక్సల్స్ రహిత భారత్ ను నిర్మించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు.

## సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు గణపురం**

**కలంజ్యోతి, మొయినాబాద్ :** సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జిల్లా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్ ) అధ్యక్షుడు గణపురం సురధీర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకిచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలన్నారు. మంగళవారం మొయినాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో 2025 సంవత్సర క్యాలెండర్ ను సుధీర్, అజీజ్ నగర్ పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. మండలంలోని బాకారం, ఆమ్దాపూర్ , తోల్ కట్ట, పెద్ద మంగళారం, రెడ్డిపల్లి పాఠశాలల్లోనూ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణపురం సురధీర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు పే స్కేల్ అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ బిల్లులు, ఐదు డీఏల విడుదల, పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎం. తుకారాం, మండల ప్రధాన కార్యదర్శి వినోద్ యాదవ్, మహిపాల్ రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, జోసెఫ్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.





## జగిత్యాల అభివృద్ధే మా ఏకైక ఎజెండా

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

**కలంజ్యోతి, జగిత్యాల :** జగిత్యాల పట్టణ అభివృద్ధే ఏకైక మా ఎజెండాగా తాము పనిచేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.మంగళారం జిల్లా కేంద్రంలోని 11, 12, 29, 30 వార్డులో టీయూఎఫ్ఐడిసి నిధులు రూ.85 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగిత్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణం లోని 4500 మంది పేదలకు నిర్మించిన నూకపల్లి అర్బన్ హౌజింగ్ కాలనీని త్వరలో జగిత్యాల మున్సిపాలిటీలో విలీనం చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్ లు బాలే లత శంకర్, నక్క జీవన్, పంబాల రాము, దుర్గయ్య, నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, దుమాల రాజకుమార్, మేకపవన్, మేనేని ప్రవీణ్ రావు, ఏఈ శరన్, కౌన్సిలర్లు, నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# హామీలు మరచిన ప్రభుత్వం

## బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**కలంజ్యోతి, నిర్మల్ :** ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధుల విడుదలకు కృషి చేస్తున్నామని నిర్మల్ ఎంఎల్ఏ ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సోన్ మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. సోన్ మండలం పాక్ పట్ల గ్రామంలో రూ.18 లక్షలతో ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్, రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనం, రూ. 20లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసారు. అనంతరం మాదాపూర్, లెఫ్ట్ పోచంపాడు, గాంధీ నగర్, లోకల్ వెల్మల్ గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ. 850 కోట్ల మేర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలని మోసం చేసిందన్నారు. మహిళలకు పెన్షన్, యువకులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి బూటకపు హామీలతో ప్రభుత్వంలోకి వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల ఇంద్రకరణ్ రెడ్డి , రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, మండల అధ్యక్షులు మార గంగా రెడ్డి, మాజీ ఎంపీపీ హరీష్ రెడ్డి, రమేష్ రెడ్డి, మల్లేష్, గంగారెడ్డి, కళ్యాణ్ , అంజయ్య, నాగరాజు, ముత్యం రెడ్డి , గోవర్ధన్ రెడ్డి, ఉదయ్ రమేష్, రాజేశ్వర్ సాయన్న , గంగన్న , ప్రశాంత్ గ్రామ ప్రజలు గ్రామాల వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.




## మూడు గ్రామాల్లో గ్రామ సభలు

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండలంలోని గుడిపేట, ఓబులాపూర్, గొర్రెగుండం గ్రామాలలో మంగళవారం అధికారులు ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పథకాలకు ప్రజలు దరఖాస్తులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, జిల్లా సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి, తహసీల్దారు మునిందర్, ఎంపీడీవో స్వాతి, డీటి నితా, ఎంపీఓ ప్రవీణ్, ఏపీఓ శ్రీనివాస్, ఆర్ఐలు రాణి, తిరుపతి, ఆయా పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు. కాగా, స్థానిక ఎస్ఐ నరేష్ సిబ్బందితో కలిసి గ్రామ సభలను పర్యవేక్షించారు.




## మానవత్వాన్ని చాటిన పోలీసులు

**కలంజ్యోతి, నిర్మల్ :** ప్రతి రోజూ నేరస్థుల వేట, కేసుల్లో బిజీ గా ఉండే పోలీసులకు హృదయం ఉండదని భావిస్తుంటారు. కానీ.. ఖాకీ దుస్తుల వెనుక కారుణ్యం కూడా ఉందని నిరూపించారు నిర్మల్ పోలీసులు. నిర్మల్ బస్ స్టాండ్ లో మతి స్థిమితం లేని ఒక మహిళ ఒంటిపై దుస్తులు కూడా లేకుండా తిరుగుతోందన్న సమాచారం పోలీసులకు అందింది. వెంటనే అదే పరిసరాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న జిల్లా భరోసా సెంటర్ ఇన్చార్జి మహిళా ఎస్సై సుమాంజలి కి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన భరోసా, షి టీం సిబ్బంది ఆ మహిళని వెతుకుతుండగా చైన్ గేట్ ప్రాంతంలో కనుగొన్నారు. ఆమెకి బట్టలు కొని ధరింపజేసి మానవత్వం చాటుకున్నారు. అనంతరం సఖి సెంటర్ వారికి అప్పగించారు. జిల్లా ఎస్పీ డా జి.జానకి షర్మిల భరోసా టీం ఇన్చార్జి ఎస్ఐ సుమాంజలి, షి టీం రాధిక, రజిత, భరోసా ఏఎన్ఎం స్వప్న, కౌన్సిలర్ జ్యోతి లను అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**కలంజ్యోతి, దుగ్గొండి :** ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరుతాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ళు 4 పథకాలు అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా మంగళవారం దుగ్గొండి మండలం చాపలబండ గ్రామసభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోస, నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**కలంజ్యోతి, జగిత్యాల :** మహిళల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని 19వ వార్డులో ప్రజా పాలన వార్డు సభలో పాల్గొని అప్లికేషన్ పెట్టుకోవడానికి వచ్చిన స్థానిక వార్డు ప్రజలతో మాట్లాడారు. అనంతరం అధికారులతో మాట్లాడి దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన వారికి రిసీవ్డ్ కాఫీ అందజేయాలని సూచించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ... మహిళల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని గత ప్రభుత్వం హయాంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఒక్క రేషన్ కార్డు కూడా లబ్ధిదారులకు చేకూర్చలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అర్హులైన వారిని గుర్తించి అందరికీ రేషన్ కార్డ్ కల్పిస్తామని పేర్కొన్నారు. రేషన్ కార్డ్ జాబితాలో పేరు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని అందరూ మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, అందరికీ ఈ ప్రభుత్వంలో రేషన్ కార్డ్ కల్పించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి సంవత్సర కాలం నుండి మహిళల అభివృద్ధి ధ్యేయంగా



తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తుందని , ఇలాంటి కార్యక్రమం ఏ రాష్ట్రంలో లేదని కేవలం తెలంగాణ రాష్ట్రం మాత్రమే ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తుందన్నారు. 500 రూపాయలకు సబ్సిడీ గ్యాస్ మహిళా సంక్షేమానికి ప్రభుత్వం సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్ గ్రహిణీలకు ప్రభుత్వం కలిపిస్తుందన్నారు. 19వ వార్డులో నివసిస్తున్న వారంతా నిరుపేద కుటుంబాలు రోజువారి కూలీ దారులు నిరుపేద కుటుంబాలు వారి సంక్షేమమే ధ్యేయంగా 200 యూనిట్ల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో పిసిసి సెక్రెటరీ బండ శంకర్, కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు జున్ను రాజేందర్, కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్, కౌన్సిలర్ యూత్ కాంగ్రెస్ నాయకులు తోట నరేష్, అద్నాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ తోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**కలంజ్యోతి, నల్లబెల్లి :** కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చెందుతాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరగా ఎమ్మెల్యే మాధవరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కొత్తపెల్లి రవీంద్రచారి, మొగిలి, రమణాచారి, మారేడు గుండా సదాచారి, సురేందర్, గొట్టిముక్కుల నాగభూషణం, పెద్ద వెంకన్న, వెంకన్న, మాటూరి బ్రహ్మాచా రి, దుంపేటి రమణాచారి పొనుగోటి సత్యం, కృష్ణచారి, రవి, కర్ణ కంటి నవీన్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి, జిల్లా కార్యదర్శి మలోత్ రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనల అశోక్, ఇస్తారు శేఖర్, పురుషోత్తం సురేష్, ద్యగల కృష్ణ, ఎన్ఎస్ యూఐ నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్, నాయకులు పాల్గొన్నారు.




## రోడ్డు భద్రతపై అవగాహన ఉండాలి

**కలంజ్యోతి, మల్యాల :** రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం మల్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ లో పోలీసులు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు రోడ్డు భద్రత, ప్రమాదాలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ పాషా వివరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు సంపత్, మధుసూదన్ రెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.



## యువజన వార్షికోత్సవ వేడుకలు

**కలంజ్యోతి, మల్యాల :** జాతీయ యువజన వార్షికోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాలలో జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద గురించి వ్యాసరచన పోటీలు, పెయింటింగ్ కాంపిటేషన్ నిర్వహించారు. ముందుగా వివేకానందుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోటీల అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ భూమేష్ వివేకానందుని జీవిత చరిత్ర, గొప్పతనం గురించి స్టూడెంట్స్ కి వివరించారు. జిల్లా యువజన వాలంటరీ మారం గణేష్, టీ మెంబర్స్ లహరి ప్రదీప్, పాఠశాల ప్రిన్సిపాల్ మానస పాల్గొన్నారు.

# దావోస్ లో తెలంగాణ రైజింగ్ టీం

### ప్రముఖ కంపెనీలతో చర్చలు




**దావోస్ :** పెట్టుబడులే లక్ష్యంగా స్విట్జర్లాండ్ లోని దావోస్‌లో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం అక్కడి ప్రభుత్వం, ప్రముఖ కంపెనీలతో కీలక చర్చలు జరుపుతున్నది. తెలంగాణ రైజింగ్ నినాదంతో అక్కడ అనేక ఉత్తేజకరమైన, పెట్టుబడులకు ఆశాజనకమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. మంగళవారం వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ 55వ వార్షిక సదస్సుకు హాజరైన ఈ బృందం.. అక్కడి కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశమైంది. తర్వాత సీఎం, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు యునిలివర్ ఇన్‌కార్పొరేషన్ (భారత్‌లో హిందుస్తాన్ లీవర్) గ్లోబల్ సీఈవో హెయిన్ షూమేకర్ సమావేశమయ్యారు. మరోవైపు సప్లయ్ చైన్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఇన్నొవేషన్ రంగాల్లో ప్రఖ్యాత కంపెనీ ఎజిలిటీ వైఎస్ ఛైర్మన్ తారెక్ సుల్తాన్ తో సమావేశమైన మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు రైతుల ఆదాయాన్ని స్థిరంగా పెంచేందుకు ఇస్తున్న ప్రాధాన్యతలను ఆయనకు వివరించారు. సాయంత్రం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సారథ్యంలో వివిధ కంపెనీ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్న సీఎం బృందం ఐటీ, డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులపై చర్చలు జరుపనుంది.

# పదిలో ప్రథమంలో నిలవాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్



**కలం జ్యోతి, నిర్మల్ :** రాబోయే పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి, జిల్లాకు హ్యాట్రిక్ విజయం అందించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో పదో తరగతి పరీక్షలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేలా సన్నద్ధం చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలలో మొత్తం 9127 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. గత రెండేళ్ళుగా పదో తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలో మొదట నిలిచిందన్నారు. ఈ ఏడు కూడా ఇదే స్థానం సాధించాలన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు సన్నద్ధ పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు ఈ నెల చివరి నాటికీ సిలబస్ ను పూర్తి చేయాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున ప్రతి విద్యార్థి తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, అంబాజీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు పద్మ, సలోమి కరుణ, ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు, కేజీబీవి ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పిన వాళ్లకే ప్రభుత్వ పథకాలు

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** ఃనాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాగర్ కర్నూల్ లో పార్టీ ముఖ్యకార్తల సమావేశంలో పాల్గొన్న ఆయన గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దలు, కార్యకర్తలు చెప్పిన వారికే ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించారు. జిల్లా ఇన్ చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జాబితా సిద్ధం చేసి స్థానిక ఎమ్మెల్యేకి ఇస్తే ఎమ్మెల్యే ఎంపిక చేసిన లిస్ట్ మాత్రమే ఫైనల్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. గ్రామసభ లిస్ట్ కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇచ్చిన జాబితా మాత్రమే బయటపెట్టాలని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డీపీవోకి ఆదేశాలు జారీ చేసినట్టు రాజేశ్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఏదైనా గ్రామంలో తమ కార్యకర్తలు చెప్పినట్టు వినకుండా అధికారులు లబ్ధిదారుల జాబితా బయట పెడితే అ గ్రామంలో ఎవ్వరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు రాకుండా చేస్తా బహిరంగంగా హెచ్చరించారు. ఎమ్మెల్యే చేసిన ఈ వ్యాఖ్యలు అధికార పార్టీలోనే తీవ్ర చర్చకు దారి తీసింది.





## డబుల్ బెడ్ రూం ఇళ్లలో
# మౌలిక వసతులు
### పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**కలంజ్యోతి, జగిత్యాల:** డబుల్ బెడ్ రూం ఇళ్లలో మౌలిక వసతుల కల్పించేందుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని చివరి ప్రాంతంలో ఏర్పాటు చేసిన నూక పల్లి డబుల్ బెడ్రూం నిర్వాసితులు విద్యుత్ కనెక్షన్ ఇప్పించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి వినతి అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ.. అధికారులతో ఫోన్ లో మాట్లాడి తక్షణమే విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని సూచించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించి మూడు నెలలు గడుస్తున్నప్పటికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం లేదని, చీకట్లో ఉంటున్నామని డబుల్ బెడ్రూమ్ కాలనీ వాసులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లలో విద్యుత్ కనెక్షన్ ఇప్పించడంతోపాటు తాగు నీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారులు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని కలిసి వినతి పత్రం లో పేర్కొన్నారు. లబ్ధిదారులు విద్యుత్ మీటర్ల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ మూడు నెలలుగా విద్యుత్ కనెక్షన్ ఎందుకు ఇవ్వలేకపోతున్నారని అధికారులను నిలదీశారు. ఇంట్లో విద్యుత్ లేకపోవడం తో పిల్లలు, మహిళలు, వృద్ధులు చీకట్లో మగ్గుతున్నారని, తక్షణమే డబుల్ బెడ్ రూం లబ్ధిదారులకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. నిరుపేదల ఇళ్లలో కనీస వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. డబుల్ బెడ్ రూం నిర్వాసితులకు ఇళ్లకు తక్షణమే విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంతో పాటు నీటి వసతి కల్పించేందుకు అధికారులు తక్షణమే చొరవ చూపాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అధికారులకు సూచించారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ
### కలెక్టర్ అభిలాష అభినవ్



**కలంజ్యోతి, నిర్మల్ :** సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులందరికీ ఇవి అందజేస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు.నిర్మల్ పట్టణంలోని నాయిడివాడ, నిర్మల్ గ్రామీణ మండలం న్యూ పోచంపాడ్ లో నిర్వహిస్తున్న ప్రజా పాలన వార్డు, గ్రామ సభలలో కలెక్టర్ మంగళవారం పాల్గొని ప్రజలకు, అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించామని గుర్తు చేశారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అలాగే సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో రూ.12 వేలు అందించడం జరుగు తుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, కనీసం 20 రోజులు ఉపాధి హామీ పథకంలో పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. వివిధ పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. గ్రామసభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రా లకు వెళ్లి సంబంధిత పత్రాలను జతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమాలలో ఆర్డీవో రత్న కళ్యాణి, డీఎస్ఓ కిరణ్ కుమార్, తహసీల్దార్లు రాజు, సంతోష్, ప్రజలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



‘నేను లోకల్’ సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తన ఫస్ట్ మూవీతోనే ప్రేక్షకుల్లో మంచి ఫేమ్ తెచ్చుకుంది. దీంతో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా వచ్చిన అవకాశాలన్నింటిని సద్వినియోగం చేసుకుంటూ స్టార్ హీరోయిన్‌గా రాణిస్తుంది. ఇక రీసెంట్‌గా యంగ్ హీరో వరుణ్ ధావన్ సరసన ‘బేబీ జాన్’ సినిమాలో నటించి బాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. కానీ ఈ చిత్రం అనుకున్నంత విజయం అయితే సాధించలేదు. ఇదిలా ఉంటే.. రీసెంట్‌గా ఈ భామ తన చిన్ననాటి స్నేహితుడైన ఆంటోని తో ఏడడుగులు వేసిన సంగతి తెలిసిందే. ఇక పెళ్లి తర్వాత ఈ బ్యూటీ సినిమాలకు కొంత గ్యాప్ ఇచ్చి ప్రస్తుతం తన భర్తతో ఎంజాయ్ చేస్తుంది. అలాగే నిత్యం సోషల్ మీడియా లోనూ యాక్టివ్‌గా ఉంటూ తన అందాలతో అదరహో అనిపిస్తుంది. ఈ క్రమంలో ఈ భామ ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా కీర్తి సురేష్ తన ఇన్‌స్టా వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో బ్లాక్ కలర్‌లో శారీలో మత్తెక్కించే కళ్ళతో వయ్యారంగా చూస్తూ ఫొటోలకి స్టిల్స్ ఇచ్చింది. దీంతో ఈ పిక్స్ కాస్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక వీటిని చూసిన నెటిజన్లు బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## బ్లాక్ శారీలో మెరిసిపోతున్న
# కీర్తి సురేష్

